నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## నమ్మలేని నిజాలు

కళ్ల చెంతకు
అరచేతిలో స్వర్గం
ఓట్ల గారడీ.

మెతుకు బాట
పేదకు ముళ్లబాట
ఆకలి వేట.

రక్త బంధాలు
తూర్పు పడమరలు
కరెన్సీ కాలం.

మతిమంతులు
గతి తప్పిన దారి
అల్ప జీవులు

గెలుపు పోరు
దేశం గర్వపడాలి
ప్రపంచ కప్పు.



- రేడియమ్
సెల్: 9291527757


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


## శ్రీనిజాలు

ఓటర్ల నాకర్షించె
పోటాపోటి హామీలు !
పార్టీల రాజకీయం
ప్రజల ముంచె సునామీలు !.

చెదరకుండ చూసుకోండి
సీటు మీద చూపు !
కంద చూసి మురవకండి
బలుపు కాదు వాపు !



- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ గురువారం 19-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:65 పేజీలు:6 వెల: రూ.1/-

## ఇజ్రాయెల్ చేరుకున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 18:: హమాస్ మిలిటెంట్లతో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్‌లో ఇవాళ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బైడెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయంలో దిగారు. అక్కడ బైడెన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు స్వాగతం పలికారు. కాగా, హమాస్ తీవ్రవాద దాడిని ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్‌కు తన బలమైన మద్దతును ప్రదర్శించడమే ఈ దేశంలో బైడెన్ పర్యటన ప్రధాన ఉద్దేశమని వైట్‌హౌస్ ప్రకటించింది. యుద్ధం నేపథ్యంలో తర్వాత చేపట్టాల్సిన చర్యలపైనా ఇజ్రాయెల్‌తో చర్చించనున్నట్టు వెల్లడించింది.

మరోవైపు, బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దైంది. ఇజ్రాయెల్ పర్యటన తర్వాత బైడెన్ జోర్డాన్ వెళ్ళాల్సి ఉంది. అక్కడ అరబ్ నేతలతో సమావేశం నిర్వహించాలని ముందుగా ప్రణాళిక చేసుకున్నారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా 2, ఈజిప్టు ప్రధాని ఎల్-సిసీ, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ తదితరులతో భేటీ కావాల్సి ఉంది. అయితే, నిన్న గాజా ఆసుపత్రిపై దాడి ఘటనతో అనూహ్యంగా బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దైంది. బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దైనట్టు జోర్డాన్ విదేశాంగ మంత్రి ఐమన్ సఫాది తెలిపారు. అయితే ఇందుకు గల కారణాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు.

## జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన ఝరాసంగం జడ్పీటీసీ



హైదరాబాద్, అక్టోబర్ 18(నేటినిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఝరాసంగం కాంగ్రెస్ జడ్పీటీసీ సభ్యురాలు వినీల, నరేశ్ దంపతులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు వినీల నరేశ్ దంపతులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరి చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. వినీల నరేశ్ దంపతులతో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఢిల్లీలోని ఓ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం.

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ పరిశ్రమలోని ఉద్యోగులు, కార్మికులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బయటికి పరుగులు తీశారు. ఇంతలోనే భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫ్యాక్టరీ అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. 26 ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర్పుతున్నారు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికలప్పుడే వచ్చి మాయ మాటలు చెప్పేవాళ్లను నమ్మొద్దు: ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్, అక్టోబర్ 18:కాంగ్రెస్, బీజేపీల నేతలకు ఎన్నికల టైమ్‌లో వచ్చి ఓట్ల కోసం మాయమాటలు చెప్పడం అలవాటుగా మారిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ ప్రజలు రాజకీయంగా చాలా చైతన్యం కలిగి ఉన్నారని, కల్లబొల్లి మాటలు నమ్మి ఓట్లేసే పరిస్థితిలో తెలంగాణ సమాజం లేదని ఆమె చెప్పారు. బుధవారం ఉదయం నిజామాబాద్ జిల్లా బోధన్ పర్యటనలో కవిత మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీ జనగణన గురించి మాట్లాడుతున్నారని, కానీ సంక్షేమంలో బీసీలకు పెద్దపీట వేసిందే కేసీఆర్ అనే సంగతి గుర్తుంచుకోవాలని కవిత హితవుపలికారు.

నిజామాబాద్ జిల్లాలో 2014కు ముందు ఒక్కటే బీసీ హాస్టల్ ఉండేదని, ఇప్పుడు కేసీఆర్ పాలనలో బీసీ హాస్టల్‌ల సంఖ్య 15కు పెరిగిందని కవిత చెప్పారు. బీసీ బిడ్డలను విదేశాలకు పంపి చదివిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని, ఇది బీసీ సాధికారత అవునో కాదో..? రాహుల్‌గాంధీయే చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని చంద్రబాబు ప్రైవేటు పరం చేసినప్పుడు ఇక్కడి కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదో రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ప్రభుత్వం చెరుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నదని, రైతులను కళ్లల్లో పెట్టుకుని కాపాడుకునే నైజం కేసీఆర్‌ది అయితే, ఆ రైతులపై రాజకీయాలు చేసే నైజం రాహుల్‌గాంధీది అని కవిత విమర్శించారు.

ఎన్నికలప్పుడే వచ్చి మాయ మాటలు చెప్పే వాళ్లను నమ్మాలో లేదంటే ఎల్లప్పుడూ వెంట ఉండి పనిచేసే వాళ్లను నమ్మాలో ప్రజలే ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. ముఖ్యమంత్రిని మార్చాలనుకున్నప్పుడల్లా మత కల్లోలాలు రెచ్చగొట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ఇప్పుడు హిందూ ముస్లింలు కలిసిమెలిసి మత సామరస్యంతో పండుగలు చేసుకుంటున్నారని చెప్పారు. 65 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడి ప్రజలకు మంచి నీళ్లుగానీ, సాగు నీళ్లుగానీ, మంచి విద్యగానీ, మంచి వైద్యంగానీ ఎందుకు ఇవ్వలేకపోయిందో రాహుల్‌గాంధీ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోదీ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కుతుంటే రాహుల్‌గాంధీగానీ, సోనియాగాంధీగానీ ఎందుకు అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆమె ప్రశ్నించారు. ఇవాళ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏది చేస్తే అది దేశమంతా అనుసరించే పరిస్థితి ఉన్నదని, ఇప్పటికే తెలంగాణ సర్కారు చేసిన ఎన్నో కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శనంగా మారాయని కవిత చెప్పారు. నిజామాబాద్ పర్యటనకు వస్తున్న రాహుల్‌గాంధీకి స్వాగతం పలుకుతున్నామని, ఆయన మా అంకాపూర్ చికెన్ రుచి చూడాలని, అంకాపూర్ చికెన్ భారతదేశంలో చాలా పాపులర్ అని కవిత వ్యాఖ్యానించారు.

## హుజూరాబాద్, హుస్నాబాద్‌ల ఇంచార్జిగా ఇనుగాల.. మంత్రి కేటీఆర్



కరీంనగర్, అక్టోబర్ 18: హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జిగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిని నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రకటించారు.

నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు మంత్రి కేటీఆర్, మంత్రి గంగుల, ప్లానింగ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ ఎమ్మెల్యేలు రసమయి లతో పాటు సుంకె రవిశంకర్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, ఎమ్మెల్సీలు భానుప్రసాదరావు, ఎల్ రమణ, నగర మేయర్ వై.సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం లభించింది. హెలిపాడ్ నుండి సభాస్థలి వరకు నీరాజనం పలికారు. సభ విజయవంతం కావడం పట్ల మంత్రి గంగుల నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

హన్మకొండ, అక్టోబర్ 18: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్: పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 బీ 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్‌ఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి (ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూ డు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు: బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 418 గంజాయి మొక్కలు స్వాధీనం



కుమ్రం భీం ఆసిఫాబాద్ : గంజాయి( సాగుపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ గంజాయి కట్టడికి పక్కాగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో 418 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని జైనూరు మండలం బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో ముగ్గురు రైతులు తమ వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు పెంతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడుడు నిర్వహించారు.

418 భారీ గంజాయి మొక్కలను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.

## మోడీ దసరా కానుక- డివి నాలుగు శాతం పెంపు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: కేంద్ర ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం మరో సారి గుడ్ న్యూస్ చెప్పింది. దసరా, దీపావళికి ముందు ప్రభుత్వం నుంచి పెద్ద బహుమతి లభించింది. తాజాగా కేంద్ర కేబినెట్ సమావేశం నిర్ణయాన్ని ప్రకటించింది.

దీపావళికి ముందే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మోడీప్రభుత్వం పెద్ద కానుకను అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యం పెంపునకు ఆమోదం తెలిపింది. డియర్‌నెస్ అలవెన్స్‌లో 4 శాతం పెంపుతో 42 శాతం నుంచి 46 శాతానికి పెంచింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 47 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. కరువు భత్యం పెంపుతో పాటు కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు అక్టోబర్ నెల జీతం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. జూలై నుంచి సెప్టెంబర్ వరకు ఉన్న బకాయిలను కూడా అక్టోబర్ నెల జీతంతో పాటు కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఇవ్వాలని నిర్ణయించింది.

## ప్రజా ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయం సాధిస్తా : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, అక్టోబర్ 18: ప్రజా ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తానని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ రూరల్ మండలం ఎల్లపల్లిలో దుర్గామాత మండపం, అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. సొంత గ్రామం నుంచి మంత్రి ఎన్నికల శంఖారావం పూరించారు. అంతకుముందు కుమ్రంభీం, డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి సోపానాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులను వివరించి భవిష్యత్తులో మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ప్రజల ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అడుగుతామని వివరించారు.

గతంలో ఎన్నడూలేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించగలిగామన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనబడుతున్నదని, అభివృద్ధి ఫలాలు పొందుతున్న.. నిర్మల్ ప్రజలు మరోసారి ఆశీర్వాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్ తో ఫైబర్ నెట్ కార్మికుడి మృతి

అమరావతి, అక్టోబర్ 18:ఏలూరు జిల్లా కల్వకుంటలో స్తంభంపై ఏపీ ఫైబర్ నెట్ వర్క్ చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి గోరికిపూడి వీరబాబు కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. గాయపడిన కార్మికుడిని ఏలూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నూజివీడుకు చెందిన వ్యక్తిగా సమాచారం. మృతుడితో ఉన్న తోటి కార్మికుల వద్ద నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు






### నేటి కందం- నేటికి అందం

కం॥ జనులందరు సంతసమున
మనగలిగెడి మంచి రోజు మనకౌనసుటకై
ఘన సంఘములో చెలగుట
ఘన "ఋణ వితరణ సమాఖ్య" కలకాలంబున్!!



-రాధశ్రీ
సెల్:9494481210

( అక్టోబర్ 19 ఋణ వితరణ దినోత్సవం..)
Oct 19 International Credit Union Day..)

# నిర్బంధ ఓటింగ్ విధానం తోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

(నేదునూరి కనకయ్య)

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి బాషా, అనే భేదం లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది .

### ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు

ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు.

'మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది' అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది. ఓటు హక్కు వజ్రాయుధం. ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం.

ఓటు హక్కుపై విస్తృత ప్రచారం చెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి.

### ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95, 50, 25, 694 చేరింది.

దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విపలమైనాయి. .ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది.

దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .

యువకులు, పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3వ వంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం

దేశములో 1951లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగకపోవడం శోచనీయం. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు.ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.

2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది. 2019లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.

పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం-రిమోట్ ఓటింగ్ విధానం

,స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది.వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

రాజకీయ ఏకాభిప్రాయం రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు

రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు

పురుషులు 15048250 స్త్రీలు..14924718 థర్డ్ జెండర్.1 951ఎన్.ఆర్.ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282

మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

### ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్.ఆర్,ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్. ఆర్.ఐలు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

### ఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు

ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్త ఓటర్ల చేరికలు డూప్లికేట్ ఓటర్ల ను దొంగ ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి.

కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి

ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి. 'ఎన్నికల అక్షరాస్యత' బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో

యువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్ఛంధ, సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

'నిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలు' ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి.

భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృధి పధంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి.

యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం.

గ్రామ సభ, పురపాలక, నగర పాలక సంస్థలు ప్రతి 3 నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి.

'ఓటు హక్కు వినియోగం మీడియా, మీడియా టివి సినిమా ప్రచార ప్రసార సాధనాలు మాధ్యమాలు ఓటు హక్కు వినియోగం ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చెయ్యాలి.ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్దంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి.

లోకసభ, శాసన సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చెయ్యాలిఅప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పరుచుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది.

భలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి, సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుంది.

నేటినిజం
# సాహితీ కెరటాలు
website:www.netinijam.com website: www.netinijam.com

2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 19-10-2023




**బంజారా నానీ**

ఆమె జీవితంలో
చీకటి ముసురుకుంది.
తొలిపొద్దు
పొడిచేదెప్పుడో!



-డా॥ సూర్యాధనంజయ్
సెల్:9849104187

**ఘంటారావం**

అపనమ్మకం
ఆపేస్తుంది
నమ్మకం
నడిపిస్తుంది.

అంతరంగ శత్రుత్వాన్ని
జయించనీ
బహిర్గత శత్రుత్వాన్ని
క్షమించనీ.

ఎదురుదాడి
చేస్తే ఎలా?
ఎదురుటివారి కోణంలో
ఆలోచించాలి కదా.

కొందరు
కారణజన్ములు
మరికొందరు
రణజన్ములు



-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

పుస్తక సమీక్ష

# కరకురాళ్ళల్లోనూ చిగురించిన కవితాక్షరాలు




పొత్తూరి సుబ్బారావుగారు సాహితీలోకానికి సుపరిచితులు. వీరు చదివింది సైన్సు, సాహిత్యానికి, భాషకు ఎనలేని సేవ చేస్తున్నారనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. వీరు ఎన్నో పురస్కారాలు అందుకున్నవారే. వీరు చిరకాలంగా తెలుగుభాషాసేవ చేస్తున్నారు. గతంలో వీరు **'సుమ సోయగాలు'** పేరట కవితాసంపుటిని తెలుగు పాఠకలోకానికి అందించారు. అప్పుడు మంచి పూలు పూయించారు. ఇప్పుడు కరకు రాళ్ళల్లోనూ కవితాక్షరాలను చిగురింపచేస్తున్నారు. అవి ఎలానో చూద్దాం.

వీరి కవితలు ఎంత నిశితంగా ఉంటాయో. అంత రమ్యంగా, స్వభావయుక్తంగా విశ్లేషణతో ఉంటాయి.

**'నేనిప్పుడు నిశ్చింతగా ఉన్నా.....'** అనే కవిత ఎలక్షన్ల సమయంలో రచించినట్లు గోచరిస్తోంది. ఆ కవిత ఆమూలాగ్రం ఓట్ల కోసం పాటుపడేవారు ఉదయంనుండి వీధి వీధి తిరిగి ఏం చేస్తారో, వారి ప్రవర్తనను యథాతథంగా చిత్రించారు.... **"ఇటు తిప్పి చూసి, సొణుక్కుంటూ, (గొణుక్కుంటూ) వెనుదిరిగి వెళుతుంటే, అప్పుడర్థమైంది ఓటర్ల జాబితాలో నా పేరు గల్లంతయిందని".** ఇక్కడ గమనించాల్సింది వారి నిశితమైన పరిశీలన తత్త్వం. కవిగారి పనికి ఆటంకం కలిగించినందుకు నిశ్చింతంగా ఉన్నానంటారు. నిజమే కదా!

**'కాలం సంక్షోభాల పుట్ట'**- కవితలో కాలాన్ని సంక్షోభాలపుట్ట అని అభివర్ణించారు. అనగా కాలంలో ఎన్నో సంక్షోభాలుకూడా చోటు చేసుకొని వుంటాయి. వాటిని మనిషి ఛేదిస్తూ తన గమ్యంవైపు మరల్చుకొని వెళుతూవుంటాడు. కానీ అవి తీరినా తీరకపోయినా, కాలచక్రం తనతో తిప్పుకుంటూ ఉంటుందంటారు. ఎంతైనా మనిషి ఆశాజీవి కదా అందుకే ముందుకు వెళుతూనే ఉంటాడు అంటారు. సుబ్బారావుగారి హృదయం చాలా సున్నితమైంది. **'దీక్షబూనాలి'** అనే కవితలో భక్తి ప్రాధాన్యతకు చోటిచ్చారు. పురాణాలలో విషయాలను ఉటంకిస్తూ శబరిమలను స్త్రీలు దర్శించడంలో తప్పేంటి అంటారు. ఇక్కడ వీరి పరిశీలనాశక్తి ఏమిటో పాఠకులకు అర్థమవుతుంది. వీరు ఏ విషయాన్ని తీసుకొని కవిత రచించినా సమగ్రంగా ఉంటుంది. కవిత అర్థాంతరంగా ముగించరు. వీరి కవితల్లో స్పష్టత ఎక్కువ.

**'ఏరుపెక్కిన మంచుధార'** కవిత వీరి హృదయం చాలా సున్నితమైనదని చెప్పడానికి ఉదాహరణగా తీసుకోవచ్చు.

సుబ్బారావుగారి మనసు ఎంత నిర్మలమైనదో, సున్నితమైందో మైత్రిబంధాన్ని ఇప్పటికీ కొనసాగిస్తూ, తన కవితాకదంబాన్ని చిరకాలమిత్రునికి అంకితమివ్వడంలోనే మనం అర్థం చేసుకోవచ్చు. దాన్నే **'ఎన్నటికీ తరగని స్నేహ సుగంధం'** కవితలో వారి స్నేహసుగంధాన్ని వెలిబుచ్చారు.

ఎక్కడో జరిగిన సంఘటన వీరిని ఎంత కలచివేసిందో చెప్పకనే చెప్పవచ్చును. అందుకే నాకనిపించింది వీరి మనసు చాలా సున్నితమైనదని. **'ఉషోదయం సిగ్గుపడుతోంది'** అన్న కవితలో తన ఆవేదనను పాఠకులకు అందించారు.

అప్పట్లో శ్రీశైలం అడవుల్లో యురేనియం నిక్షేపాలున్నట్లు, దాన్ని తవ్వించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వచ్చిన భోగట్టాను చీల్చి చెండాడిన కవిత సుబ్బారావుగారిలోంచి వెలువడింది. అదే **'మరణసంకీర్తనలు'** అన్న కవిత. ఈ కవితలో కవి ప్రజలను మేలుకొల్పటమేకాదు, దీనివల్ల నష్టమేమిటో కూడా బాకా ఊది మరీ చెప్పాలంటారు. సామాజిక స్పృహ, కవి హృదయం ఉన్నవారు పొత్తూరివారు.

కరోనా మహమ్మారిని పారద్రోలడానికి మా దగ్గర అస్త్రాలున్నాయని ఎలుగెత్తి చాటిన 'దారులెక్కడుంటాయి' అన్న కవిత ఎంతో హృదయ విదారకతను ఒలికిస్తుంది. **'హృదయదీపాలను వెలిగించుకుందాం రండి'** అన్న కవిత కరోనా ముగింపుకు స్వాగతం పలికిన కవిత.

**'లోపలికొచ్చిన తరువాత'** అనే కవితకూడా కరోనాకు చెందినదే. ఇందులో కరోనాను పారద్రోలే శాస్త్రజ్ఞులు ఎక్కడున్నారో వెతికి వారిని ఎర్రతివాచీ పరిచి స్వాగతిద్దాం అని ఆవేదనతో పలికిన పలుకులవి. మరో సామాజిక అంశాన్ని **'ఈ బంధాలన్నీ తెంచుకోవలసిందేనా!'** అన్న కవిత ద్వారా ప్రశ్నిస్తారు.

కవి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను చీల్చి చెండాడుతూనే తన సున్నితత్వాన్ని వెలువరించారు **'ఎన్నాళ్ళకో మళ్ళీ'** కవితలో. కవిగారు ఎంత సున్నితమైన మనస్సు కలవారో ఇది చదివితే మీకే తెలుస్తుంది. **మందుబాబులపై కురిపించే ప్రేమజల్లు ముందు, వారి కుటుంబం చిందించే అశృధారలు/చీకటిలో రాలే చినుకులే...** అంటూ మందుబాబుల గతి, మతి తప్పిన స్వైర విహారాన్నీ, ప్రభుత్వాలు వారిని ఎలా వశపరుచుకుంటాయో తెలుపుతారు. అలానే **'బ్రతుకుసౌందర్యం'** కవితలో ప్రజల జీవన విధానాన్ని ఎలా కోరుకుంటున్నారో తెలుపుతారు. ఎన్నికల్లో నాయకులు ఇచ్చే వాగ్దానాలు, మ్యానిఫెస్టోల్లో పెట్టినవాటిని చూసనా తలరాతలు ఏవైనా మారతాయా, అలాంటివి ఏమూలైనా రాయబడ్డా యేమోనని వెతుకుతూ కొత్త పాలకుల ప్రజాపాలనకొరకు ఎదురుచూస్తూ ఉంటాను అంటారు.

**'ఏ జాతి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం.... పరపీడన పరాయణత్వం'** అన్న శ్రీశ్రీ కవిత **'కాళ్ళు పాఠాలుచెబుతాయి'** అన్న కవితలో కరోనా సమయంలో ప్రజలు పడుతున్న అష్టకష్టాలను వర్ణించిన తీరు వర్ణనాతీతం. ఈ పాఠాలు ఎప్పటికైనా పాలకులకు గుణపాఠాలు చెబుతాయంటారు. ఎందుకంటే ఆ సమయంలో వారిని పట్టించుకునే నాథుడే లేకపోయినాడు. **'తూర్పు వాకిట్లో'** కరోనా సమయంలో అందించిన కవితనే.

తెలుగు భాషామతల్లిని అవమానిస్తున్నారంటూ **'దెబ్బపై దెబ్బ'** అనే కవితద్వారా ఆవేదన చెందారు. తెలుగు భాషను అంతం చేయడానికి మనవాళ్ళే మన దగ్గర తిష్టవేసారంటారు. **'ఊపిరీ! నీ రూపమేదీ!'** అనే కవిత అగ్రరాజ్యానికి చెంపపెట్టులాంటిది. అగ్రరాజ్యం చేస్తున్న వికృత క్రీడను నిరసిస్తాడు కవి ఈ కవితలో.

సుబ్బారావుగారు అభ్యుదయ వాది అని అనడానికి ఎన్నో ఉదాహరణలు మనకు ఈ పుస్తకంలో లభ్యమవుతాయి. రైతుల సమస్యలు లాంటి కవితలు చదివినప్పుడు ఆ భావాలు ప్రస్ఫుటమవుతాయి. **'వివక్షాపూరిత విషనాగులు'** అన్న కవితలో కులసంఘాల గురించి విమర్శిస్తూ, యువత, ముందు ఇలాంటివి తరిమికొట్టటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అసలు ఈ కవితా సంపుటి నామౌచిత్యం గురించి....

ఇది వారి నోటినుంచి వచ్చి, కలం నుండి ఆవిష్కృతమైన భావాన్ని మీముందుంచుతున్నాను.

దీని నేపథ్యం..... రాతిపగుళ్ళ లోనుండి వచ్చిన మొక్క పచ్చని పూలనుకూడ వికసింపచేసింది. దానిని తిలకించిన నా మనస్సు ఓ చిగురించిన హృదయోల్లాసంలో ఓలలాడి **'రాళ్ళూ చిగురిస్తాయి'** అనే కవితాశీర్షికతో కవిసమ్మేళనంలో వినిపించిన కవిత, మంచి స్పందన లభించిందంటారు.

కాబట్టి అందరూ చదివి ఆనందించండి, ఆస్వాదించండి, ఈ రస గుళికలలాంటి కవితలను ఎందుకు వదలాలి.

**ప్రతులకు:** సాహితీకిరణం,
11-13-154, రోడ్ నెం.3,
అలకా పురి, హైదరాబాద్,
సెల్:9490 751681
మరియు
అన్ని ప్రముఖ
పుస్తకకేంద్రాలలో



-కె.కృష్ణమాచారి
(అమెరికానుండి),
సెల్:9885346138



## క్యాటరాక్ట్

చూపులు మసక బారినప్పుడే
తెలుస్తుంది కండ్లవిలువ.
పొరలు కమ్మినయ్ చూస్కో
అంటున్నది వయసు.
ఉషోదయం
అందమైన రంగుల క్రీడ
ఇవాళ అది ఒకనీడ.

కండ్లు రెండు
కాని దృష్టి ఒకటే
ద్వైతం అద్వైతంగా మారినట్టు.
దృశ్యాల వెనుక
అమూర్తాన్నీ దర్శిస్తాయి నేత్రాలు,
నా కవిత్వం వీటికే రుణపడ్డది.

చీకటి ఒకదైన్యం
అనుభవానికొస్తే తప్ప అర్థంకాదు

ఇవాళ
అంధసోదరులు గుర్తుకొస్తున్నారు
వారికోసం
నయనాల రిజర్వాయర్లలో
కన్నీళ్ళను రిజర్వు చేస్తున్నాను.

ఆపరేషన్‌కు వెళ్లేముందు
కొంత పరేషాన్ సహజమే,
బయటికి వచ్చినంక
కండ్లను సద్వినియోగం చేస్తానని
వాగ్దానం చేస్తున్నాను.



-డా॥ ఎన్. గోపి
సెల్:9391028496

## వాగ్గేయకారుల సాహిత్యం నేటి తరానికి తెలియాలి-డా॥కె.వి.రమణాచారి



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు. డా॥కె.వి. రమణాచారి,నృత్య గురువులు కళాకృష్ణ, డాక్టర్ భాగవతుల సేతురాం, డాక్టర్ ఆర్. ప్రసన్నరాణి, నవ్య నాటక సమితి అధ్యక్షులు వేమరాజు విజయ్‌కుమార్

వాగ్గేయకారుల సాహిత్యం నేటి తరానికి తెలియాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. జంట నగరాలకు చెందిన నృత్య గురువులు నెలకొల్పిన సిద్ధ నాట్య కళా సమితి ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ సారస్వత పరిషత్తులో ఆదివారం సాయంత్రం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణాచారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముత్తుస్వామి దీక్షితార్ రచనలకు నృత్య రూపకల్పన చేసిన అంశాలకు పలువురు కళాకారులు నర్తించారు. నృత్య గురువులు కళాకృష్ణ, డాక్టర్ భాగవతుల సేతురాం, డాక్టర్ ఆర్. ప్రసన్నరాణి, నవ్య నాటక సమితి అధ్యక్షులు వేమరాజు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అరుణోదయ విమలక్కకు..సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం



సభలో ప్రసంగిస్తున్న డా॥ సుద్దాల అశోక్ తేజ, భూపతి వెంకటేశ్వర్లు.● విమలక్కకు పురస్కారం అందజేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ జి. రాధారాణి, ఆర్. నారాయణమూర్తి, డా॥ సుద్దాల అశోక్‌తేజ దంపతులు, కోయి కోటేశ్వరరావు, అయినంపూడి శ్రీలక్ష్మి తదితరులు.

సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ నేతృత్వంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి. రాధారాణి, ప్రజానటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ వాస్తు సలహాదారుడు సుద్దాల సుధాకర్ తేజ, ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు చింతకింది కాశీం, ప్రముఖ రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి హాజరై "సుద్దాల హనుమంతు- జానకమ్మ" జాతీయ పురస్కారాన్ని అరుణోదయ విమలక్కకు ప్రదానం చేశారు. అదే విధంగా యాగమాటి జగన్ మోహన్‌రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షుడు కోయి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోదుగుపూలు సంపాదకులు భూపతి వెంకటేశ్వర్లు, రచ్చ భారతి, సుద్దాల ప్రభాకర బల్ల కౌముది, లాలిత్య, స్వప్న సుద్దాల, అందె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయి




'కలాం స్మారక పురస్కార గ్రహీతలు ఆచార్య కడారు సత్యమూర్తి డా॥ నర్మదారెడ్డిలతో అతిథులు బైస దేవదాసు, అంబల్ల జనార్ధన్, దైవజ్ఞశర్మ, రఘుశ్రీ, బండారు రామ చందర రావు, వాణి రమాసుందరి.

పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని నేటినిజం పత్రిక సంపాదకులు బైస దేవదాసు అన్నారు. శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో కళాలలిత వేదికపై భారత పూర్వ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం 92వ జయంతి సభ జరిగింది.

ముఖ్య అతిథిగా బైస దేవదాసు మాట్లాడుతూ అతి పేదరికంలో పట్టుదలతో చదువుపూర్తిచేసి శాస్త్రజ్ఞుడిగా మేధవిగా ఎదిగిన కలాం ఈ దేశానికి రాష్ట్రపతి పదవిని అలంకరించడం మనందరి అదృష్టమని అన్నారు. జయంతి సభ జరుపుకోవడమంటే ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని కీర్తించడం, గుర్తు చేసుకోవడం వల్ల యువతరాన్ని మేల్కొల్పడం జరుగుతుందని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పేర పలు ప్రజాసేవ కార్యక్రమాల్లో కృషి చేస్తున్న వ్యక్తులకు ప్రతి సంవత్సరం పురస్కారాలు ప్రదానం చేస్తున్న మానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్ష, కార్యదర్శులు బి. రామచంద్రరావు, రఘుశ్రీలను అభినందించారు.

కరుణశ్రీ సేవాసమితి అధ్యక్షులుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ఆధ్యాత్మిక చింతన గల ఆచార్య కడారు సత్యమూర్తికి, ప్రపంచ పర్యాటక రచయిత్రి, క్రీడాకారిణి, గాయని డా॥ నర్మదా రెడ్డిలకు డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం స్మారక పురస్కారాలను ముఖ్య అతిథి బైస దేవదాసు ప్రదానం చేశారు. సభాధ్యక్షులు ప్రముఖ రచయిత అంబల్ల జనార్ధన్ మాట్లాడుతు మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం స్మారక పురస్కారాలను అందుకున్న పురస్కార గ్రహీతలు ఆచార్య కడారు సత్యమూర్తి, డా॥నర్మదారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. మరో అతిథి సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ మాట్లాడుతు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పురస్కారాలు ప్రదానం చేస్తున్న మానస ఆర్ట్ థియేటర్స్ సంస్థను అభినందిస్తు పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. చివర పురస్కార గ్రహీతలు తమ స్పందన తెలిపారు. మొదట సంస్థ కార్యదర్శి రఘుశ్రీ అతిథులను సత్కరించగా అధ్యక్షులు బి. రామచందరరావు వందన సమర్పణ చేశారు.

నృత్య గురువు వాణి రమా సుందరి పర్యవేక్షలో శ్రీవాణి నృత్య నికేతన్ విద్యార్థులచే కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. బహుభాషా కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను ఘనంగా సత్కరించారు.

## నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-38)



నమ్మకం పునాదుల మీద
అందంగా నిర్మించుకున్న ఇల్లు మతం!
శిల అయినా, శిలువ అయినా
గాలిలోని నిరాకారమయినా
విశ్వాస మున్నంత కాలమే నశ్వరమైన శక్తిలా అనిపిస్తుంది!
సాటి మనిషిని ప్రేమించలేని మతం
పతనం అంచు మీదనే ప్రయాణిస్తుంది!
మత విశ్వాసం
మనిషిలోని మంచిని
విస్తరింపజేస్తుంది! మతవిద్వేషం
మనిషిని రాక్షసునిగా మారుస్తుంది!
ఒకానొక శుభ ముహూర్తాన
ముగ్గురు మతాధికారులనూ
పొయి మొకిరెల్లా
సరయూ ఒక్క చోటికి చేర్చింది!
విందు పేరుతో అందరినీ
ఒకే చోట కలుసుకునేలా చేసింది !
సభలో పెద్దమనుషులను
మూడు మతాల అనుయాయులనూ
ఆసీనులను గావించింది...
తమ మతం గొప్పతనం గురించి మాత్రమే
వివరించుమని ప్రార్థించింది.
ఒకరి మాటున మరొకరు
విషం కక్కుకునే పరిస్థితులకు
తెరదించింది! భయోత్పాతాలు,
ప్రలోభప్రతాపాలు
మతాంతరీకరణ మతలబులని
చరిత్ర పుటలు కదిలించింది !
'మానవుడే మహనీయు'డన్న
వివేకానందుని గుర్తు చేసింది !
ఆరోగ్యం కోసం
వివిధ వైద్యుల వద్దకు పరుగెత్తినట్లే
ఆత్మశాంతికోసం
రకరకాల దేవుళ్ళను
నమ్ముకోవడం కొనసాగుతుందని,
అంతమాత్రన స్వమతం,స్వధర్మం
త్యజించనవసరం లేదని,
మనిషిలోని మానవతను గమనించి,
పరస్పరం గౌరవించుకోవడం,
ఇతరులను అవమానించకుండటం
సర్వశ్రేష్ఠమని విన్న వించింది !
అది ఎంతమంది సవ్యంగా జీర్ణించుకున్నారో కాని,
మతాల మధ్య మంటపెట్టుకునే
స్థితిలో మాత్రం
మార్పు చోటుచేసుకున్నది.
మానవతా వాదులంతా
నాయకురాలు సరయూను చూసి
'నీవు సల్ల గుండా లె' తల్లీ!
అనుకున్నారు.



-దోరవేటి
సెల్:9866251679

## సాహిత్యంతో సమాజం ప్రభావితం



శాంతా-వసంత ట్రస్టు సాహితీ పురస్కారాలతో సాహితీవేత్తలను సత్కరించిన మంత్రి నిరంజన్‌రెడ్డి. ఎల్.వి. సుబ్రహ్మణ్యం, డా॥ జె. చెన్నయ్య, డా॥ వరప్రసాద్‌రెడ్డి తదితరులు.

సాహిత్యం సమాజాన్ని ప్రభావి తం, చేసే గొప్ప ప్రక్రియ అని వ్యవసా యశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పలువురికి సాహితీసేవా రత్న పురస్కారాలను ప్రదానం చేశారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నమయ్య సాహితీ పరిశోధకుడు ఆచార్య వేటూరి ఆనందమూర్తికి డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, భాషా పండితుడు డాక్టర్ తాడేపల్లి పతంజలి, రచయిత్రి డాక్టర్ సి. మృణాళినికి వెంకట రమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, శాంతావసంత ట్రస్టు వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, సాహితీవేత్త జి.బి.శంకరరావు పాల్గొన్నారు. ప్రముఖ రచయిత రేవూరి అనంత పద్మనాభరావు రచించిన అన్నమయ్య పద శృంగారం గ్రంథాన్ని వక్తలు ఆవిష్కరించారు.

## 'వేయిపడగలు-ధర్మ దృష్టి' పుస్తకావిష్కరణ



వేయిపడగలు-ధర్మదృష్టి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొ॥ కొంక యాదగిరి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, బిక్కి కృష్ణ

విమల సాహితీ సమితి, ఎన్‌జీవోస్ నెట్ వర్క్ సౌజన్యంతో సుప్రసిద్ధ సాహితీవేత్తలు, విమర్శకుడు, డాక్టర్ ముదిగొండ వీరభద్రయ్య- ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య ఆశీస్సులతో ప్రముఖ సాహితీ పరిశోధకురాలు, రచయిత్రి నాయికోటి విద్యుల్లత రాసిన 'వేయిపడగలు- దర్మదృష్టి' పుస్తకావిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. సభాసామ్రాట్‌గా కళారత్న డా. బిక్కి కృష్ణ సభ అధ్యక్షత వహిం చిన కార్యక్రమానికి వక్తలుగా సాహితీ వేత్త పూర్వ ఇన్ చార్జి తెలుగు విశ్వవి ద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కొంక యాదగిరి, సుప్రసిద్ధ సాహితీవేత్త బహుగ్రంథకర్త ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి విచ్చేసి పుస్తకావిష్కరణ చేశారు. ప్రొఫెసర్ కొంక యాదగిరి మాట్లాడుతూ విశ్వనాథ వేయిపడగల నవలలోని ధర్మదృష్టిని రచయిత్రి నాయికోటి విద్యుల్లత అద్భుతంగా గ్రంథాన్ని ఆవిష్కరించారని పేర్కొన్నారు. పుస్తకంలోని అనేక కోణాలను డాక్టర్ నాళేశ్వరం శంకరం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, వైఎస్. శర్మ, డా॥జెల్ది విద్యాధరరావు, సముద్రాల శ్రీదేవి, కళారత్న బిక్కి కృష్ణ, డా॥ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## కవన వనం

ఎప్పటికప్పుడు మాటలు పోగేసుకుందుకు
మడులు మడులుగా ఊహలు నాటేసుకోవాలి
ఊహల మొలకలకోసం గుప్పెడు స్వప్నాల విత్తనాలు
ఎంచి ఎంచి ఏరుకోవాలి
బీడు బారి నెరియలు చూపిన మనసును దున్ని
స్వప్నాలు చల్లడమే కాదు
లోలోపలి చెమ్మను
కాలవలు కాలువలుగా పారించాలి.
దిష్టి బొమ్మలా నిలబడి తలలెత్తిన కలలను
ముక్కున కరచుకు పోయే పాపిష్టి చూపులకు
కాపలాగా అహరహం కంటి రెప్పలను విప్పార్చి
కంచెగా మారిపోవాలి.
దూరాన ఉండే చేతులను చాపి
హృదయానికి హత్తుకునే వెచ్చదనం కావాలి.
దప్పికతో సొమ్మసిల్లే అలసిపోయిన జాతికి
రాళ్ళ మధ్య పదిలంగా ఎదురు చూసే తియ్యని జల నిధి
నేలకు దిగివచ్చిన దేవదూత కాలి
పట్టీ మువ్వలనాదంతో
పిలిచి లాలించాలి.
పుస్తకాలు పుస్తకాలుగా ఉదయం రాలిపడిన
పున్నాగలో , రెల్లుపూలో, పారిజాతాలో ఏరుకుందుకు
పదహారు వేల వేలికొసల సౌకుమార్యంతో పాటు
సజీవత తొణికిసలాడే జీవనదులుగా మార్చేందుకు
సంజీవనీ విద్య కాస్తైనా అవుపోసన పట్టి ఉండాలి.
అడవుల మధ్య అంతరంగాల మధ్య
సమావేశమైన నదులై
అడుగు అడుగునా నేల నెత్తావిని కరగించుకుంటూ
వెన్నంటి వస్తున్న వెచ్చని ఊపిరులను మోసుకు రావాలి.
పీల్చివదిలే ఊపిరిలో ఆత్మ ఒకటి మమేకం కావాలి.
జీవితం కాగితంపడవ నిండా నింపిన
పచ్చపచ్చని ఆలోచనలు
తీగలై సాగి లోకాన్ని పందిరి చేసుకోవాలి గాని ...
మెరిసి కురిసి ఇంకిపోయే
తొలకరి చినుకులు కాదు.



-స్వాతీ శ్రీపాద
8297248988

## లలిత సంగీత శిఖరాగ్ర గురువులు పి.వి. సాయిబాబా, కె. రామాచారి

-డా॥కె.వి.రమణాచారి



అతిథులను సత్కరిస్తున్న డా॥ కె.వి.రమణాచారి. వేదికపై వద్దేపల్లి కృష్ణ, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు.

లలిత సంగీతంలో ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన శిఖరాగ్ర గురువులు పి.వి. సాయిబాబా, కె. రామాచారిలని, వేలాదిమందిని గాయకులుగా తీర్చిదిద్దారని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా॥కె.వి.రమణాచారి అన్నారు. మహోత్కృష్టమైన దినమని, ఎవరు గుర్తించినా గుర్తించకపోయినా ఎన్నో కావ్యాలు వ్రాసిన లలిత గీతాలపై పరిశోధన చేసి డాక్టరేట్ సంపాదించుకొన్న, చిన్న వయస్సు నుండే పద్యాలు, గేయాలు, కవితలు వ్రాస్తూ సాహితీ సంపదను, ప్రతిభను అందించిన నేటి బతికున్న దాశరథి వద్దేపల్లి కృష్ణ అని డా॥ కె.వి.రమణాచారి అభివర్ణిస్తూ సంగీత రంగంలో భవిష్యత్తును ఇప్పుడే దర్శింపజేస్తున్న చిన్నారులకు గురువు కె. రామాచారి, ఆయన గురువు పి.వి.సాయిబాబాలను మూడు దశాబ్దాల కింద ప్రారంభించిన తన కలహంసి సంస్థ ద్వారా ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారాలు అందజేయడం వద్దేపల్లి కృష్ణ సంస్కారానికి, సమున్నతమైన ఆశయానికి దర్పణం పడుతుందని అన్నారు.

# ఆత్మస్థైర్యాన్ని నింపడమే గెలుపు

-డా॥ కత్తి పద్మారావు
9849741695

వారు అవమానాన్ని
అధిగమించారు
వారు అవమానాన్ని
జయించారు కూడా
ఏది విజయం? ఏది ఓటమి?
ఆత్మస్థైర్యాన్ని నింపడమే గెలుపు
ఎవరు వాగ్గేయకారులు?
జనం గుండెల్లో అగ్నిచ్చటలు
రగిలించినవారా?
రాళ్ల సందుల్లో రాగాలాపన చేసినవారా?
ఆ వెంకటాచలపతిని పూలతో ఊరేగిస్తున్నారు
అన్నమయ్య శృంగార కీర్తనలు ఆలపిస్తున్నారు
రాళ్లకు పాన్పులేస్తున్నారు
రాయలసీమ అంతా జ్వరాలతో
జనం కునారిల్లుతున్నారు
ఒకచోట పూలు - బుక్కాయిలు
మేళ తాళాలు
మరొకచోట కూడు లేక
కుండా చట్టి కట్టుకుని వలసలు
నల్ల డబ్బంతా బెజవాడ
కొండకు చేరుతుంది
దుర్గమ్మ పేరుతో కోటలు, దర్గాలు
కట్టుకుంటున్నారు
అమ్మ చూస్తూ ఉండగానే
బంగారం పోయింది
చీరల వేలంలో వాటాలు పొందారు
ఒకప్రక్క కృష్ణానది పరీవాహంలో
మురుగు వాసన
మరోప్రక్క కొండ అంచుల్లో సాంబ్రాణి వాసన
మతం శృంగారభరితమైంది
దోపిడీకిప్పుడు మతమే సింహద్వారం
ఆకాశాన్ని, భూమినీ
తాళాలుగా వాయించిన
ఆ గజ్జెల వీరుడు డప్పు కొడితే
కొండల్లో నుండి సింహాలు
మైదానాల్లోకి దుమికాయి
ఆ కుండల మీద కురుస్తున్న
వాన చినుకులకు ఆ బుడ్డోడు
చిందేశాడు
ఎవరు ఆ నృత్యకారులు?
వేసిన అడుగే వేస్తున్నారు?!
శతాబ్దాలుగా తిప్పిన చేతులే తిప్పి
కోట్లకు పడగలెత్తారు?!
ఆ తల్లి గుండె సొద
అలతి అలతి పదాలతో
అల్లినవాడు నక్షత్ర మండలంలో
కొలువుదీరాడు
ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడు
భాషకు పుట్టినిల్లు తల్లేగా!
కూతురుకు గజ్జెల పట్టాలు కట్టి
జడలు అల్లుతున్నప్పుడు
అమ్మ కళ్ళు మెరుస్తున్నాయి
తల్లి వాడే అనంత
సాహిత్యానికి వేదిక
తల్లిని నిర్లక్ష్యం చేస్తున్న సమాజం
ఒట్టిపోతుంది కదా!
వాళ్లు వారి పాదాల దగ్గర జీవిస్తున్నారు
చెప్పుల కు రంగులు అద్దుతున్నారు
బానిసలు ఏదో అధీనతలో
బతుకుతారు కదా!
దోసి లొగ్గటం వారి దినకృత్యం
వారి ముఖాల నిండా
రంగులు పులిమారు
రూపురేఖలు తెలియడం లేదు
ఆ గోరింటాకు చెట్టుపై
రెండు చినుకులు పడ్డాయి
ఆకు మొనలు తేలాయి
ఎంత సొగసు!
నాటిన మొక్క చుక్క నీరందక
ఎండిపోతుంది.
పంటేసినోడి ముఖంలో
నెత్తురు చుక్క లేదు
పండుగలు - పటాసులు ఆర్భాటాలు!
అప్పు అనే వ్యసనాన్ని
అందరికీ నేర్పారు
మనిషికి శాంతి లేదు
అశాంతే ఒత్తిడికి మూలం
గుండె కొట్టుకుంటూ కొట్టుకుంటూ
హఠాత్తుగా ఆగిపోతుంది!
దానిపై పెద్ద పెద్ద బండలు పెట్టారు
నీరూ, గాలీ, వెలుతురు
అన్నీ కల్మషం అయ్యాక
జీవితం అంతా దుర్భరమేగా!
నెల మొదట్లో విందులు, వినోదాలు
నెల చివర్లో అప్పుల కోలాటాలు
అంతా అలజడి-ఆరాటం
శాంతి లేని జీవితాలు
రాజ్యం మద్యం మత్తులోకి ప్రజల్ని నెడుతుంది
విషం బొట్లు రెండు గొంతులో వేసి
మరణానికి దారులు తీస్తుంది
అన్నం వడ్డించాల్సిన చేత్తో
ఆయువుల్ని తీసే ద్రవాలు పోస్తుంది
రాజ్యం అంటే ప్రజల క్షేమాన్ని
కోరేది కాదా?!
దేశమంటే మత్తు పానీయాలు,
మాదకద్రవ్యాల కుహరమా!?
బిడ్డను రక్షించుకోలేని తల్లి
తల్లిని రక్షించుకోలేని బిడ్డ
అంతా ఆర్తనాదమే!
అంతా కక్షలు, కార్పణ్యాలు ద్వేషపూరితమైన దేశం!
మళ్లీ ప్రజలకు పునరుత్తేజం కావాలి
రాజ్యాన్ని ఎదిరించగల శక్తి సామర్థ్యాలు కావాలి
అంబేద్కర్ మార్గమే
పోరాటానికి దివ్వె
పిడికిళ్లు బిగించండి
సమసమాజ స్థాపనే మన కర్తవ్యం.


ఆహ్వానము
భవానీ సాహిత్య వేదిక
సీతారాంపూర్, కరీంనగర్.
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారి
"ఆకాశమంత" కవితా సంపుటి
మరియు
సంపాదకత్వంలో వెలువడిన
"వజ్రభారతికి గేయహారతి" గేయ సంకలనం
రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ
తేది : 19.10.2023 గురువారం ఉ॥ 9.30 గంటలకు
వేదిక : వాగీశ్వరి డిగ్రీ కళాశాల, గీతాభవన్ ప్రక్కన, కరీంనగర్.
సభాధ్యక్షులు :
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు, అధ్యక్షులు, భవానీ సాహిత్య వేదిక
ముఖ్య అతిథులు :
శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, అదనపు పాలనాధికారి, పెద్దపల్లి
డా॥ వడ్డేపల్లి కృష్ణ గారు, సినిమా, టి.వి. రచయిత, డైరెక్టర్
విశిష్ట అతిథులు :
శ్రీ పారుపల్లి కోదండ రామయ్య గారు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్
శ్రీ పాణ్యం దత్తశర్మ గారు, విశ్రాంత ప్రధానాచార్యులు, కవి, రచయిత, కాలమిస్ట్
సమీక్షకులు :
శ్రీ లేదాళ్ళ రాజేశ్వరరావు గారు, కవి, రచయిత, ఉపాధ్యాయులు
శ్రీమతి కాసనగొట్టు స్వప్న కృష్ణ గారు, గజల్ రచయిత్రి, ఉపాధ్యాయులు
ఆహ్వానించువారు :
శ్రీమతి నీలగిరి అనిత గారు
కవయిత్రి


మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 973వ రోజు 'జంతువులు - మంచి లక్షణాలు' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'జంతువులు - మంచి లక్షణాలు' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక &
దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

## ఆత్మానందం

గోమాతకు గోముగా
ఎవరు పాఠం చెప్పారో
బిందెల నిండా పాల ధారలిస్తుంది
బసవన్న నడక నాగేటి చాళ్ళల్లో
గిట్టలతో ఏ మొక్కనూ తొక్కదు.
కొమ్ములకు జాజిరంగు పూసి
బంతిపూల దండలు మెడలో వేస్తే
శివయ్య ముందు నందీశ్వరుడున్నట్టే
యాలాల జాతరకు బండి కడితే
ముల్లుగర్ర ఆనించకుండా
ముందుకే పరుగు.
మనం మాటాడే భాషలో మాధుర్యం
వింటాయి
పిల్లీ మేకా గొర్రె ఎద్దూ ఆవూ కుక్కలకు
ముద్దు ముద్దు పేర్లుంటై
పిలిస్తే మల్లెపూల కొమ్మలై అల్లుకుంటై.
పనిలో విశ్వాసంలో ఎద్దులకే పెద్దపీట
కాడి మెడపై కత్తిలా కోస్తున్నా కసురుకోవు
గమ్యాన్ని చేరేవరకు విశ్రాంతి కోరవు
అడవిలో పులి జాడ పసిగట్టి ఆగేవు.
ఎంగిలి నీటిని ముట్టని శుభ్రజ్యోత్స్నలు
పావురంగా సైగ చేస్తే మారాం చేసే
ఇంటి ముచ్చట్లు.
లేత చిగురుటాకులా
చెంగు చెంగున
ఎగిరే లేగదూడలు
ఒడిలో అల్లారుముద్దుగా వాలి
హాయిగా ఒదిగిపోయి
కునుకు తీసే
పిల్లులు
ఎంత మధురమో
మనసునే ఆనంద తాండవం చేయిస్తాయి
పసిపిల్లల్లా మచ్చిక చేసుకుంటే
మనలో ఆత్మగా భాగమౌతాయి.

- ఏడెల్లి రాములు

## జీవధనాలు

పుట్టిన ప్రపంచంలో
ఆవు, బర్రె
ఎద్దు, పిల్లి
కుక్క వంటి
ఎన్నో జంతువులను
మనిషి పెంచి పోషిస్తూ
మేక, గొర్రె లాంటి జంతువులతో
అడవి చుట్టూ తిరుగుతూ.
ఆవు బర్రె మేక వంటి జంతువులు
పాలిస్తూ పోషించిన పాత్ర
ఈ జీవ జగతిలో
నింపింది ఆనందం.
ఆనంద జీవనాన్ని పంచుతూ
నిలిచిన
కుక్క లాంటి జంతువుల విశ్వాసం.
ఆవు పాలు అమ్మ పాలలా కమ్మగా
ఆరోగ్య సాధనలో నేస్తం

- వి. సంధ్యారాణి

## నిస్వార్థ జీవులు

స్వార్థ చింతనే
చెడుపనులకు హేతువు
బతికి ఎదగాలనుకునే మనిషి
మంచిని చంపి ఎగబాకుతున్నాడు
జంతువులకంటే హీనంగా మారాడు.
ఏజంతువు
ఎట్టి స్థితిలో చెడుచేయాలనుకోదు
అసలు అలాంటి ఆలోచనే ఉండదు
ఆహారానికై అన్వేషణే తప్ప
ఇంకేదీ ఆలోచించదు
కడుపునింపుకోను తప్ప
స్వార్థమనే మాటే ఎరుగదు.
కాళ్ళమధ్య తిరుగాడే
ముద్దుముద్దు మార్జాలాలు
లక్ష్మీదేవిలా దర్శనమిచ్చే గోవులు
ఇంటి పెద్ద కొడుకులా ఎద్దులు
పాలతో కడుపునింపే గేదెలు
మేకలు,గొర్రెలు,కాపలాకుక్కలు
మనిషిని నమ్ముకొని
దానికి ప్రతిఫలం ఇస్తుంటాయే
తప్ప స్వార్థంతో బతకనివి.

-గుర్రాల వేంకటేశ్వర్లు

## నోరు లేని గురువులు

మూగ జీవాలు
మంచి లక్షణాలు
నేర్చుకోమనే లక్షణాలు
ఒక్కో జీవి నుంచి ఒక్కో పాఠం
అన్ని పాఠాల సారాంశం
మానవ జీవితం
మనుగడకి ఆధారం
సుఖమయ జీవితానికి
సులభో పాయం.
చలి చీమ నేర్పుతుంది
చల్లగా క్రమశిక్షణ
జీవిత పునాది
ఆకాశాన విహరించే
డేగ నేర్పుతుంది
లక్ష్యసాధన మంత్రాలు.
తనువంతా విశ్వాసం
నింపుకున్న కుక్క
గుప్పెడు మెతుకులకే
జీవితాంతం కాపలా
బలాబలాలు తెలుసుకోలేని
గాడిద లా ఉండకుండా
సాధ్యాసాధ్యాలు అంచనా
వేసుకుని పనికి
ప్రణాళిక ముఖ్యం అంటుంది
మనకి పాఠాలు నేర్పే
జంతువులకి మనం యజమానులం.

-మోటూరి
శాంతకుమారి

## అన్నీ లబ్ది కారకాలే?

చరాచర ప్రపంచంలో
గొలుసుకట్టులా
జంతువులు
ఒకదానికొకటి శత్రువులైనా
చివరాకరకు అన్నీ లబ్ది కారకాలే
మానవాళికి నిత్య జీవన మనుగడలో ...
పురుగు పుట్రా పాము లాంటి
విషకీటకాల నుండి కాపాడుతూ
మానవాళి నమ్మకానికే అమ్మలా
ఆచరణలతో రుజువుపరిచే శునకరాజు.
ఇంద్రధనసులో ఇమిడ్చిన్నన్ని
రంగులతో
ఇలలో
తల్లిగా పేరొందడమే కాకుండా
ఎవుసంలో మూలమై
మానవాళికే వరాల కానుకైన మూట
మాతల్లి మహాత్మ్యం కలిగిన గోమాత
దూరాభారాలను జయించడానికి
ధూమశకటంలా పరుగెత్తిన
అచ్చమైన అశ్వాన్ని కూడా
మచ్చిక చేసుకుని
వాయువేగాలతో
వార్తలను చేరవేసుకున్నాడు.
నక్కి నక్కి నాటకాలతో
పటిష్టంగా ఎదుర్కొనే పావనమైన
పంట నష్టాలకు మూషికాలను
మట్టుబెట్టే పెంపుడు పిల్లి
అయినా సరే పెన్నిధే మానవాళికి ?.

-నగునూరి రాజన్న

ఆ.వె : పల్లె కుక్క నెవరు పట్టించు కొనరుగ!
బస్తి కుక్క దాని భాగ్యమేగ!
వూరు మారి తేను వునికి మారున? మరి!
తెలుసుకొని నడుచుకొ తెలివిగాను!!.
ఆ.వె : పిడికెడంత కూడు పిలిచి కుక్కకుపెట్టు!
ఇంటి ముందు నుండు విశ్వసంగ!
మూడు పూటల తిని మురిసేటి తనయుడు!
అవసరాల నిన్ను ఆదుకోడు!!.

## కుక్క

-కనకయ్య మల్లముల

## విశ్వాసం

సూర్యోదయం మొదలు
పక్షుల కిలకిలలు
జంతువుల అరుపులు
కోడి కూతలు
మరెన్నో ధ్వనులు
మనిషి చుట్టూ
వైపైలా.
కుక్కకి ఉన్న విశ్వాసం
మరే జంతువుకు లేదనే నానుడి
గోవుకు గడ్డి పరకలు పెట్టి
పుణ్యం సంపాదించే అవకాశం
చాలా మందికి
భగవంతుడిచ్చిన వరం.
ప్రతి జంతువు నుంచి
ఎన్నో ఉపయోగాలు
ఆహారంగా ముఖ్య పాత్ర
ఎన్నో రూపాల్లో
బలవర్ధక ఆహారం మనకు
ఆవులు
గేదెలు
మేకల నుంచి
పాల రూపంలో
వాటి నుంచి
మరెన్నో ఆహార పదార్థాలు.
కోడి
ఆవు
గేదె
మేక
అత్యంత ఉపయోగపడే
మంచి జంతువులు
కుక్క విశ్వాస జంతువుగా మంచిది
జీవరాశులలో
చాలా భాగం
మనిషికి ఉపయోగపడేవే.

- నారుమంచి వాణీ ప్రభాకరి

## విశ్వాసం

ఏమనసున్న వానితో
ఆప్యాయతలను పంచుకుందో
ఏ వేదనతో దూరమైందో
అలుపన్నదే ఎరుగవు
ఆ ఎదురు చూపులు.
తోటివారి చెంతకు చేరదు
అరుపులతో విసిగించదు
అదిలించినా బెదరదు
తన స్థానాన్ని వదలదు
పూర్వజన్మ ద్యూటిని మరవలేదేమో
రోడ్డు టి పాయింట్లో కూర్చుని
రోడ్ కానిస్టేబుల్ని గుర్తుచేస్తుంది.
రహదారుల రణగొణ ధ్వనికి
వాహనముల తాకిడికి చలించదు
వెలుగురేడిచ్చే వేడికీ
రుతుపవనాల తాకిడికీ
శిశిర ఋతువు చల్లదనానికీ
చెక్కు చెదరని మునీశ్వరునిలా
ఎదురు చూపుల తపస్సును
చెదరనీయక కొనసాగిస్తూ
హాయిగా ఓ కునుకేస్తుంది.
విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన
శునకం నిరంతరం
పుడమి తల్లి ఒడిలో
సేదతీరుతోంది.

- వి.నాగజ్యోతి

## క్రమశిక్షణ

జంతువులకున్న నీతి నియమం
మానవ జాతిలో మృగ్యం
పెడితే పిడికెడు గ్రాసం
గోవిస్తుంది కడివెడు క్షీరం
పెడితే ఒక ముద్ద అన్నం
శునకం చూపుతుంది విశ్వాసం
పెడితే గుప్పెడు గ్రాసం
గాడిద చేస్తుంది ఊడిగం
ఆకలి తీరిన మరుక్షణం
తీయవవి మరే జీవి ప్రాణం
ఎరుగదే జంతువు స్వజాతి కలహం
అది బుద్ధెరిగిన మానవులకే సొంతం
లేదు జంతువుకు కుత్సిత తత్త్వం
నరునికున్నది ఓర్వలేని జాడ్యం
లేదు వాటికి
రేపటికి పోగెయ్యాలన్న వాంఛితం
నేడే జంతువులకు కావలసిన దినం
బారులు తీరిన చీమలు
నేర్పుతాయి క్రమశిక్షణ సూత్రాలు
జంతువులపై చూపితే ప్రేమ క్షణం
ఇస్తాయవి పాలు, ఉన్ని, మాంసం నిత్యం
లాలిస్తే మరపిస్తాయి మన సంతానం.

- జె.వి.కుమార్ చేపూరి

## ఉత్తమ లక్షణాలు గ్రహించు

మానవత్వాన్ని తెలుసుకో
మనిషిగా మసలుకో
మనిషిగా బతుకు
మమతలు మరువకు
జంతువుల్లోని
మంచినీ గ్రహించు.
కుక్కకున్న విశ్వాసం
చీమకున్న క్రమశిక్షణ
పశువులకున్న శ్రమనైపుణ్యం
పక్షులకున్న దృష్టినైపుణ్యం
కాకికి ఉన్న బలగం
పావురాలకున్న సమాచారం
చిలకలకున్న నేర్పరితనం
కోయిలకున్న మధుర గానం
నెమలికున్న నాట్యం.
కోతులకున్న చిలిపితనం
ఎలుగుబంట్లకున్న పటుత్వం.
సింహానికున్న రాజసం
చిరుతకున్న వేగం
పులులకున్న దర్పం
మృగాలకున్న జీవనం
అన్ని
ఉత్తమ లక్షణాలూ గ్రహించు.

- గుండవరం
కొండల్ రావు



# వాషింగ్టన్ డి.సి.లో ఘనంగా తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ బతుకమ్మ వేడుకలు

అమెరికా, అక్టోబర్ 18: టి.డి.ఎఫ్ వాషింగ్టన్ డి.సి., చాప్టర్ వనితా టీమ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న బ్రాడ్ రన్ హైస్కూల్ ఆశ్ బర్న్, వర్జీనియాలో బతుకమ్మ, దసరా సంబురాలు అంబరాన్నంటాయి.

ఈ బతుకమ్మ పండుగకి ప్రత్యేక అతిథిగా ౧ఆఈ జూం అధ్యక్షుడు డాక్టర్ దివేష్ అనిరెడ్డి, ౧ఆఈ జూం చైర్మన్ వెంకట్ మారం, టి.డి.ఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ మురళీ చింతలపాణి ప్రత్యేక అథిలుగా హాజరయ్యారు. టి.డి.ఎఫ్, తెలంగాణ రాష్ట్రంలోని పలు గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఇండియా నుంచి ప్రఖ్యాత శిల్పి, కళాకారులు ఎంపీ రమణా రెడ్డి తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నా రూపకర్త ౧ఆఈ ఆఅ బతుకమ్మ సంబురాల్లో 'పాత్ టు ఆర్టిస్టిక్ బ్రిలియన్స్, ఏ జర్నీ అన్వీల్డ్' అనే తన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ బతుకమ్మ పండుగకి ప్రత్యేక ఆకర్షణగా 'ఎల్లిపోతావురా మనిషి మనిషి' , 'బాగుండాలి మనిషి'అనే పాటలతో 'హలిజీబిష్త్రతి ఖీవటటఎ జఱ' ఛానల్ లో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని కదిలించింది. స్వాతి రెడ్డి బతుకమ్మ పాటలు పాడుతూ, స్త్రీలతో కలసి ఆడుతూ అందరిలో జోష్ నింపారు. నవ్య ఆలపాటి తన బృందంతో తెలంగాణ పల్లె పదాల మెడ్లీ నృత్యాన్ని, మంజువాణి తన బృందంతో మహిషాసుర మర్ధిని నృత్య రూపకాన్ని ప్రదర్శించి ఆహుతులని అబ్బుర పరిచారు. విశ్వ వ్యాప్తంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న తెలుగు వారందరికీ, వాషింగ్టన్ డి.సి బతుకమ్మ పండుగకు హాజరైన అందరికి తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ వాషింగ్టన్ డిసి వనితా టీమ్ నాయకులు కవితా చల్లా, వినయ సూరనేని కృతజ్ఞతలు తెలిపారు.

# సుగుణ శతకం" అద్భుతం



సోమవారం పోతన విజ్ఞాన పీఠం వరంగల్ వారి ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ప్రాంతానికి చెందిన కవి/రచయిత తాండ్ర చిరంజీవి రాసిన " సుగుణ శతకం " పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా ఆచార్య బన్న అయిలయ్య గారు పాల్గొని వారి చేతులమీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించి మొదటి ప్రతిని చిరంజీవి గురువు గారైన జయంతి రాజకుమారి గారికి అందజేసారు. వారు మాట్లాడుతూ సుగుణ శతకం ఒక ప్రభోదం లా వుంది . పోతన , అంబేద్కర్ , కాళోజి ,తల్లిదండ్రి, ధనం, కాలం, మతం ఇలా అనేక వస్తువులను పద్యాలలో రాసి వారు మెప్పించారు. ఈ నాటి యువతకు యువ కవులకు చిరంజీవి ఆదర్శం అని పొగిడారు. పుస్తక సమీక్షకులు కర్రె సదాశివ్ గారు ఒక్కొక్క పద్యం ఆణిముత్యం అని కీర్తించారు. సభాధ్యక్షులు గందె శ్రీనివాస్ గారు సున్నిత మనస్కుడు , మృదు స్వభావి సాహిత్యంలో తనకంటూ ఒక చెరగని ముద్రవేసుకున్నాడని చెప్పారు. అమ్మానాన్న సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు డా !! తాండ్ర ఈశ్వర్ గారు ఉపాధ్యక్షులు నలిగంటి ఆరోన్ గారు స్థాపకులు మరియు కార్యదర్శి విశ్రాంత ఉపాధ్యాయురాలు జయంతి రాజకుమారి గారిని " ఉత్తమ ఉపాధ్యాయురాలు " బిరుదుతో సన్మానించారు. ఈ సభలో బన్న అయిలయ్య గారు కర్రె సదాశివ్ గారు గందె శ్రీనివాస్ గార్లు పాల్గొన్నారు.


ఆహ్వానము
డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" గారి
99వ జయంతి సందర్భంగా
జానమద్ది సాహితి పీఠం, కడప వారిచే
11వ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవానికి
మిమ్ములను బంధుమిత్ర సమేతంగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం...
వేదిక
బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరం
సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, ఎర్రముక్కపల్లె, కడప
తేది - సమయం
29.10.2023 ఆదివారం ఉదయం 10:30 గంటలకు
సభాసమన్వయం
జానమద్ది విజయభాస్కర్
మేనేజింగ్ ట్రస్టీ, జానమద్ది సాహితీ పీఠం, కడప
నిర్వహణ
జానమద్ది కుటుంబ సభ్యులు - మిత్రులు
చరవాణి : 94406 73556; 91826 35519
జానమద్ది సాహితీ పీఠం, కడప వారిచే
సాహిత్య సేవా పురస్కార ప్రదాన సభ
పురస్కార గ్రహీతలు
డా॥ నాగసూరి వేణుగోపాల్ గారు
ప్రముఖ రచయిత మరియు విశ్రాంత సంచాలకులు ఆకాశవాణి
సభాధ్యక్షులు
శ్రీ కరణం సత్యనారాయణరావుగారి రామారావు గారు
కార్యనిర్వహణాధికారి, శ్రీ కనకదుర్గ ఆలయం, విజయవాడ
ముఖ్య అతిథి
గౌ॥ శ్రీ జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాద్ రావు గారు
న్యాయమూర్తులు, ఆం.ప్ర. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం
గౌరవ అతిథులు
శ్రీ ఎం.వి. రామచంద్రారెడ్డి గారు
శాసనమండలి సభ్యులు
ఆచార్య శ్రీ చింతా సుధాకర్ గారు
ఉపకులపతి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప
డా॥ వై.పి. వెంకటసుబ్బయ్య గారు
కులసచివులు, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప
కీ॥శే॥ డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి 'బ్రౌన్ శాస్త్రి' స్మారక ఉపన్యాసం
అంశం : తెలుగు భాషా ప్రాశస్త్యం - పద్యవైభవం
ప్రధానవక్త : శ్రీ యలమర్తి మధుసూదన
ప్రముఖ కవి, గాయకులు


# చరిత్రా రచనకు సజీవ సాక్ష్యం యాత్రా రచనలు

-కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్.



హైదరాబాద్, అక్టోబర్ 18(నేటినిజం ప్రతినిధి) యాత్రా రచనల్లో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, చారిత్రక అంశాలు పొందుపరచబడి ఉండటం వల్ల అవి చరిత్రా రచనకు దోహదం చేస్తున్నాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ అన్నారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ రాసిన సంచారం సాహితీ యాత్రా వ్యాసాల పుస్తకాన్ని సాహితీ సోపతి మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మెగస్తనీసు, ఫాహియాన్, హ్యుయాంగ్ త్సంగ్ మొదలైన విదేశీ యాత్రికుల యాత్రా రచనల ఆధారంగా భారతీయ చరిత్రను సుసంపన్నం చేసుకున్నామన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో ఏనుగుల వీరస్వామి రాసిన కాశీ యాత్ర చరిత్ర ఆధునిక వచన సాహిత్యాన్ని మలుపు తెప్పిందన్నారు. అన్నవరం సంచారంలో ముప్పైయేండ్ల సాహితీ యాత్రా విశేషాలు నమోదైనాయన్నారు. రచయితలు సమాజంలో కలియ తిరగాలని, సంచార అనుభవాలను, ఉద్వేగాలను రాయాలని సూచించారు. సంచారం కృతి స్వీకర్త, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ బి.ఎస్ రాములు మాట్లాడుతూ భాగ్యనగర్ విజయ్ కుమార్ వెలువరించిన జీవగడ్డ పత్రిక ఎందరో పాత్రికేయులకు జీవం పోసిందని, అందులో నుంచే అన్నవరం దేవేందర్ ఆవిర్భవించాడని గుర్తు చేశారు. దళిత రచయితలు, కళాకారులు, మేధావుల ఐక్య వేదిక తొంబయవ దశకంలో చేసిన కృషిని వివరించారు. కవి అన్నవరం 61వ పుట్టిన రోజున కొత్త పుస్తకం పుట్టినందుకు అభినందనలు తెలియజేశారు. తనకు ఈ పుస్తకాన్ని అంకితం ఇవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన సినీనటి రచయిత్రి కిలారి స్వర్ణ మాట్లాడుతూ అన్నవరం దేవేందర్ రచనల్లో తెలంగాణ జీవద్భాష తొనికిసలాడుతుందని పేర్కొన్నారు. రచయితలు చేసిన యాత్రలను అక్షర బద్ధం చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమానికి తెరవే రాష్ట్ర పూర్వ అధ్యక్షులు గాజోజు నాగభూషణం అధ్యక్షత వహించగా, కూకట్ల తిరుపతి సమన్వయం చేశారు. సి వి కుమార్ పుస్తక పరిచయం చేశారు. పొన్నం రవిచంద్ర, నంది శ్రీనివాస్, బూర్ల వెంకటేశ్వర్లు, కందుకూరి అంజయ్య ఆత్మీయ ప్రసంగాలు చేశారు. ఈ పుస్తక ఆవిష్కరణ సమావేశంలో తెరవే బాధ్యులు దామరకుంట శంకరయ్య, బుర్ర తిరుపతి, ఏదునూరి రాజేశ్వరి, వేముల సత్యనారాయణ, నాంపల్లి సుజాత, అన్నవరం శ్రీనివాస్, మాడిశెట్టి గోపాల్, రేగులపాటి విజయలక్ష్మి, బేతి శ్యామల, గజేందర్ రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, రవీందర్, గౌతమ్, స్వాతి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సునందామృతం

### గత జల సేతు బంధన న్యాయము

గత/గతం అంటే అయిపోయిన లేదా గతమైన అని అర్థం. జల/ జలం అంటే నీళ్లు. సేతువు అంటే,గట్టు,కట్ట,వంతెన అని అర్థం. బంధనం అంటే బంధించడం లేదా కట్టడం అని అర్థం.

గత జల సేతు బంధనం అంటే నీళు గతమయ్యాకా అంటే పోయిన తరువాత అడ్డుకట్ట కట్టడం అని అర్థం.

అంటే వర్షాలు వచ్చినప్పుడు వాటిని నిల్వ చేసుకోవాలి ఉపయోగించు కోవాలి అనుకున్నప్పుడు ఆ నీళ్ళు వృధాగా పోకుండా అడ్డుకట్ట వేయాలి. జలాశయాలు అన్నీ అడ్డుకట్టలు వేసి నీళ్ళను నిల్వ చేసినవే.

అలా నీళ్ళను పొందే సమయంలో కాకుండా తర్వాత అడ్డుకట్ట వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదు కదా!.

దానినే మన నిత్య జీవితానికి అన్వయించుకోవచ్చు. జరిగిపోయిన విషయాలను గురించి ఇలా చేస్తే బాగుండు అలా చేస్తే బాగుండు అని వాపోతూ ఉండటం సహజం. కానీ అలా బాధ పడటం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నిర్ణయాలు కానీ పనులు కానీ సకాలంలో చేస్తే ఫలితం దక్కేది. అంతే కానీ ఆ సమయం మన నుండి చేజారిన తర్వాత ఎంత గింజుకున్నా,బాధ పడినా గతాన్ని వెనక్కి తీసుకుని రాలేము.

ఇలాంటి అనుభవాలు మన జీవితంలో ఎన్నో సార్లు ఎదురవుతుంటాయి.

ఎవరినైనా కలవాలని అనుకున్న వారిని కలవక పోవడం. చేయాలనుకున్నవి చేయకపోవడం. ఏవైనా అపోహలు, పొరపాట్లు ఉంటే తక్షణమే సరిచేసుకోక పోవడం...ఇలా వాటి కలిగిన నష్టాలను, కష్టాలను, బాధలను, వైఫల్యాలను తలుచుకుని కుమిలి పోవడం జరుగుతుంది.

దీని వల్ల మానసిక వేదనే మిగులుతుంది తప్ప ఒరిగేదేమీ లేదు.

అందుకే పెద్దలు, అనుభవజ్ఞులు అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, తమ అనుభవాలను కూడా దృష్టిలో ఉంచుకుని ఇలా "గత జల సేతు బంధనం న్యాయాన్ని ఉదాహరణగా చెబుతుంటారు.

అలా భవిష్యత్తులో చేయకండని ఓదారుస్తూ ఉంటారు, హితవైన మాటలతో హెచ్చరిస్తూ కూడా ఉంటారు.

-పురిమళ్ల సునంద
9441815722

## కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక
నిర్వహిస్తున్న
'బుధవారం బాద్షా'
పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

(ప్రథమ)

### అచంచలమైన శ్రద్ధాసక్తులతో ఉండాలి

ఈ జీవితం భగవంతుడిచ్చిన వరం
చావు పుట్టుకలు ఈ లోకంలో సహజం
ప్రతి ఒక్కరూ
ఏదోలా కొనసాగిస్తారు జీవనం
జీవితానికి కొందరే
నెలకొల్పుతారు అర్థం పరమార్థం.
జీవితమంటే అందరిలా
బతికేయడం కాదు
జీవితమంటే గమ్యం లేకుండా
సాగించేది కాదు
జీవితమంటే
లక్ష్యం లేకుండా ఉండేది కాదు
జీవితమంటే నిరర్థకంగా ముగించేది కాదు
తెల్లకాగితంలాంటి
జీవితంలో చరిత్ర రాయాలి
మనం బ్రతికుతూ
ఇతరులను బ్రతక నివ్వాలి
అందరినీ సంతోషపెట్టి
అందులో మనముండాలి
మానవత్వానికి ఊపిరి పోయాలి.
మనమనుకున్నది సాధించాలంటే
మెరుగైన స్థితిలో ఉండాలంటే
ఉన్నతంగా రాణించాలంటే
చంచల మనసుతో ఏదీ సాదినీ
చలేవు.
అచంచలమైన శ్రద్ధాసక్తులతో ఉండాలి
ఏకాగ్రతతో గడపాలి
క్రమశిక్షణతో అడుగులేయాలి
అనునిత్యనీ సాధన చేయాలి
గురి చెదిరి పోకుండా
చూసుకోవాలి
పట్టుదలతో కృషి చేయాలి
అనుకున్నది సాధించే
దాక విశ్రమించకూడదు.

-మండికారి బాలాజీ ఒంటల

(ద్వితీయ)

### మనసే గాయమైతే....

ఆశలు పెట్టుకున్న నేను
నొసలు వెక్కిరింతలో మౌనమై
హృదయ శ్వాస ఒక్కసారి
ఆగినంత పనయ్యింది నాలో
జ్ఞాపకాలు నన్ను వెంటాడుతూ
అసలు నేనేనా అన్న సబ్దత
వ్యాపకాలు మదిలో మౌనమై
వరుసలు తప్పి వెదుకులాట
నా మనసులో తెలియని నడక
చూపుల బాణాలు గుచ్చుకొని
మనసంతా ఏదో చెప్పాలని
మనసు గాయమై....
చిరు నవ్వుల హడావిడి
వెక్కిరింతల కలివిడి
మనసంతా ముడివడి
నువ్వే కావాలి అని దిగులుపడి
ఆశలు పెట్టుకున్న నేను కలతపడి
కన్నీరు మున్నీరుగా కంటతడి
ఏమైంది ఆ రోజు హడావిడి
ఎటుపోయింది ఆ నానుడి
ఎటో వెళ్లిపోయింది మనసు పడి
కలతచెంది మది వాకిట్లో సవ్వడి
తలపు మోములో ఒక ఒరవడి
హృదయాన్ని గాయపరిచి....
కోరికలే గుర్రాలై కూని రాగమై
ఆశలే అడియాశల స్వప్నాలై
మెదిలే కొత్త నడకలు మొదలై
కదిలే నవ అడుగులు నెలవై
పిలిచే పిలుపు నిశ్శబ్దమై
తలచే వలపు తప్పిదమై
మాటలే మౌన వ్రతమై
ఊహలే రెక్కలు విప్పి నవ్వమై
దిగులే రగిలే జ్వాలగా మురిపెమై
చూస్తున్నకొద్దీ మనసు గాయమై..
కాలం గడిచే కొద్దీ ఊహలే
కాలం గీసిన కొద్దీ గీతలే
కాలం మాటన వ్రతలే
కాలం విలువ తెలియదులే
కాలం మార్పు మనిషికి సహజమే
ఆలోచించి మనసు గాయమైతే...

-షేక్ రహీమ్ సాహెబ్
7330938773

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.